శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## ఎమ్మెల్సీ ఎన్నికల నేపధ్యంలో జిల్లా వ్యాప్తంగా 144సెక్షన్ అమలు



**నెల్లూరు క్రైమ్,మార్చి11,ప్రభాతవార్త** మార్చి 13వ తేదీన జరగబోవు ఎమ్మెల్సీ ఎన్నికల నేపధ్యంలో నెల్లూరు జిల్లా మొత్తం 144సెక్షన్ అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ విజయరావు తెలిపారు.శనివారం సాయంత్రం 4గంటల నుండి సోమవారం సాయంత్రం 4గంటల వరకు ఎక్కడా కూడా ప్రజలు గుమ్మికూ డరాదని ఆదేశాలు జారీ చేశారు.ఈ ఆదేశాలను అతిక్రమించిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.పోలీసులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తును ఏర్పాటు చేశామని తెలిపారు.

## మూడు రోజులపాటు జిల్లాలో మద్యం దుకాణాలు బంద్

కందుకూరు,మార్చి11,ప్రభాతవార్త శాసనమండలి ఎన్నికల దృష్ట్యా మూడు రోజులపాటు జిల్లా వ్యాప్తంగా మద్యం దుకాణాలు మూతపడ్డాయి.శనివారం సాయంత్రం 4గంటల నుండి 13వ తేదీ సాయంత్రం 6గంటల వరకు దుకాణాలు మూసివేయాలని ప్రభుత్వంఆదేశాలు జారీ చేసింది.ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ మూడు రోజులు ప్రభుత్వ,ప్రైవేటు బార్ అండ్‌రెస్టారెంట్‌లు కూడా మూసివేయాలని ఆదేశించారు.ఎమ్మెల్సీ ఎన్నికల నేపధ్యంలో ప్రలోభాలకు తావివ్వకుండా ఉండేందుకు ఉప్పటికే మద్యం దుకాణాలను నిలిపివేశారు.

## మూడో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పరిశీలన



**నెల్లూరు అర్బన్,మార్చి11,ప్రభాతవార్త** ప్రకాశం,నెల్లూరు,చిత్తూరు జిల్లాల పట్టభద్రుల,టీచర్ల శాసనమండలి ఎన్నికలకు సంబంధించి ర్యాండమైజేషన్‌ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ కెవిఎన్ చక్రధర్‌బాబు పరిశీలించారు.శనివారం ఉదయం కలెక్టర్‌క్యాంపు కార్యాలయంలో మూడో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను కలెక్టర్ సమక్షంలో నిర్వహించారు.ఈ సందర్భంగా పోలింగ్ స్టేషన్ల వారీగా సిబ్బంది,మైక్రో అబ్జర్వర్ల నియామకం వివరాలను జిల్లా రెవెన్యూ అధికారివెంకటనారాయణమ్మ,ఎన్ఐసి డిఐఒ సురేష్ కుమార్ కలెక్టర్‌కు వివరించారు. కలెక్టరేట్ పరిపాలన అధికారి షఫీ మాలిక్,ఎన్ఐసి సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా గ్రామోత్సవం



కోవూరు, మార్చి11 ప్రభాతవార్త : కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ కనకదుర్గాదేవి దేవస్థానంలో పరివార దేవతల జన్మదినోత్సవాల సందర్భంగా గ్రామోత్సవ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఇనమడుగు పురవీధుల్లో ట్రాక్టర్లలో పరివార దేవతలు ఊరేగింపు కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకునేలా అన్నీ ఏర్పాట్లు పూర్తి

**నెల్లూరు అర్బన్,మార్చి11,ప్రభాతవార్త** శనివారం ఉదయం నెల్లూరు డీకే డబ్ల్యూ కళాశాలలో నెల్లూరు డివిజన్‌కు సంబంధించి ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్,రిసెప్షన్ సెంటర్లు, స్ట్రాంగ్ రూములను జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కెవిఎన్ చక్రధర్‌బాబు పరిశీలించి అధికారులకు,పోలింగ్ సిబ్బందికి పలు సూచనలు,ఆదేశాలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లా డుతూ జిల్లాలో 169పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు.భారత ఎన్నికలసంఘం మార్గదర్శకాల ప్రకారం ఈ నెల 13వ తేదీ ఉదయం 8గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తామని,ప్రతి పోలింగ్ స్టేషన్లో ఒక ప్రిసైడింగ్ ఆఫీసర్,ఒక అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్,ఒక మైక్రో అబ్జర్వర్,ఒక వెబ్ కాస్టర్ విధులు నిర్వహిస్తారని ,అవసరమైన చోట వీడియో గ్రాఫర్లను నియమించామన్నారు.భద్రతాపరంగా ఎక్కడా ఎటు వంటి లోటుపాట్లు లేకుండా పోలింగ్ యంత్రాంగం ఆధ్వర్యంలో చర్యలు చేపట్టామన్నారు.ఓటర్లు సరైన పద్ధతిలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని,ఎన్నికల అభ్యర్థులకు గుర్తులుఉండవని,బ్యాలెట్ పేపర్లో అభ్యర్థి ఫోటో,పేరు మాత్రమే ఉంటుందన్నారు.ఓటర్లు పోలింగ్ కేంద్రంలో ఏర్పాటుచేసిన పెన్నులతో తమకు నచ్చిన అభ్యర్థి ఫోటో,పేరు ఎదుట తెలుగు సంఖ్యలు లేదా రోమన్ సంఖ్యలను ప్రాధాన్యతా కార్యక్రమంలో వేయాలన్నారు.పోలింగ్ కేంద్రంలోకి సెల్‌ఫోన్లు,అనుమతించమన్నారు.భారత ఎన్నికల సంఘం అనుమతించిన 12రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా చూపించి ఓటు హక్కును వినియోగించుకోవచ్చున న్నారు.ఓటర్లకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పోలింగ్ కేంద్రంలో సిద్ధం చేశామని,ఓటర్లందరూ ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.కలెక్టర్ వెంట నెల్లూరు ఆర్డీవో మలోల ,తహశీల్దార్లు సుబ్బయ్య,నిర్మలానందబాబా తదితరులు ఉన్నారు.



## పెండింగ్‌లోని అన్నీ ఆన్లైన్ సేవలను ఈ నెల 14లోగా పూర్తి చేయండి

**నెల్లూరు కార్పొరేషన్,మార్చి11,ప్రభాతవార్త** మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్,అర్బన్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ ఆంధ్రప్రదేశ్,అమరావతి వారు 2023-2024 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన అస్థి పన్ను,కుళాయి, డ్రైనేజ్ పన్నులకు సంబంధించిన డిమాండ్ నోటీ సులు జనరేషన్ కార్యక్రమం ఈ నెల 15వ తేదీ నుండి 31వ తేదీ రకు జరుగుతాయని కమీషనర్ హరిత ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. అం దులో భాగంగా కొత్తగా పన్ను విధించుట,అడిషనల్ అల్టరేషన్ వంటి కొన్ని సేవలను ప్రజలకు అందుబాటులో ఉండవని తెలిపియున్నారని పేర్కొన్నారు.పెండింగ్‌లో ఉన్న అన్ని ఆన్లైన్ సేవల ధరఖాస్తులను మార్చి 14లోగా పూర్తిచేయాల్సి ందిగా నెల్లూరు నగరపాలక సంస్థ అధికారులకు,సిబ్బందికి సూచనలతోఆదేశాలు జారీ చేశామన్నారు.కార్పొరేషన్ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వసూళ్ళ కౌంటర్ల వద్ద ప్రజలు అన్నిరకాలపన్నులను చెల్లించుటకు ఎటువంటి ఆటంకాలు ఉండవని సకాలములో పన్నులు చెల్లించి నగరాభివృద్ధికి తోడ్పడా ల్సిందిగా కమీషనర్ హరిత ఈ వివరాలు వెల్లడించారు.



## నిరంకుశ పాలనకు చరమగీతం పాడండి

**కందుకూరు,మార్చి11,ప్రభాతవార్త** ఏపిలో నిరంకుశ పాలన చేస్తున్న వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికి చరమగీతం పాడాలని తెలుగుదేశం నేతలు కోరారు. శాసనమండలి ఎన్నికల్లో యువత,ఉద్యోగులు తెలుగుదేశం అభ్యర్థిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.శనివారం సాయంత్రం కందుకూరులోని టిడిపి కార్యాలయంలో ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూర్పు రాయలసీమలో 36నియోజకవర్గాలు ఉన్నా యని,ప్రజలు సోమవారం జరిగే ఎన్నికల్లో తన అభ్యర్థిత్వాన్ని బలపరచాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఇన్‌చార్జి నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచకపాలన కొనసాగుతోందని విజ్ఞులు దూరదృష్టితో ఆలోచించి రాష్ట్రం బాగుపడేందుకు తెలుగుదేశానికి మద్దతు తెలపాలన్నారు. కందుకూరు నియోజకవర్గంలోని ఓటర్లు పార్టీ,వర్గాలు చూడకుండా స్థానికుడైన శ్రీకాంత్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే దివి శివరాం మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డిని ఇంటికి సాగనంపా లని పిలుపునిచ్చారు.పరిశీలకుడు చిట్టిబాబు,టిడిపి నేతలుజి.మోషే,నార్నె రోశ య్య ,నాగరాజు,దామా మల్లేశ్వర రావు,లక్ష్మీనరసింహం హాజరైయ్యారు.



## కమిటీ సభ్యుల సేవలు ప్రశంసనీయం



**నెల్లూరు అర్బన్,మార్చి11,ప్రభాతవార్త** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో వక్‌బోర్డు కమిటీ ఇటీవల ఏర్పాటైంది.కమిటీ చైర్మన్‌గా మీరా తనవంతు బాధ్యతలను చేపడతూ విశేష సేవలు అందిస్తున్నారు.జిల్లాలో ఎక్కడైతే వఖ బోర్డు ఆస్తులు అనా ్యక్రాంతం అయ్యాయో వాటన్నింటిని తిరిగి వఖ్‌బోర్డు స్వాదీనం చేసుకునేలా ప్రత్యేక చర్యలు చేపట్టారు.ఎన్నో ఏళ్లుగా నెల్లూరు నగరంలోని స్థానిక పెద్దబజార్,అబ్బాసలీఖాన్ మసీదుకు సంబంధించిన వఖ్‌బోర్డుకు చెందిన కోట్ల రూపాయలవిలువకలిగిన స్థలం అన్యాక్రాంతం కావడం తో ఆ భూమికి సంబంధించిన సరైన ఆధారాలను న్యాయస్థానానికి అందించారు.వఖ్‌బోర్డు అధికారులు,జిల్లా కమిటీ సమన్వయంతో విధులు నిర్వహించి,ఆ భూమిని తిరిగి వఖబోర్డు స్వాధీనం చేసుకునేలా న్యాయస్థానం నుంచి ఆదేశాలు తెచ్చారు.ఈ సందర్భంగా శనివారం రాష్ట్ర వఖ్‌బోర్డుచైర్మన్ ఖాదర్‌బాషా ఆదేశాలతో జిల్లా వఖ్‌బోర్డు చైర్మన్ మీరా,నగర డిప్యూటీ మేయర్ ఖలీల్ అహ్మ ద్,వఖ్‌బోర్డు ఇన్స్పెక్టర్ అహ్మద్‌బాషా,కమిటీ సభ్యులు,కార్పొరేటర్ కరిముల్లా, మతపెద్దలు,ముస్లిం సోదరులతో కలిసి ఆభూమిలో హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ ఖలీల్ అహ్మద్, వఖ్‌బోర్డు చైర్మన్‌మీరా మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడైతే వఖ్‌బోర్డు ఆస్తులు అన్యాక్రాంతమైయ్యాయో వాటన్నింటిని గుర్తించి ప్రభుత్వ సహాయ సహకారాలతో,వఖ్‌బోర్డు కమిటీ సూచనలతో వఖ్‌బోర్డు స్వాదీనం చేసుకునేలా చర్యలు చేపడతామన్నారు.అలాగే ఏపి ప్రభుత్వం ఆదేశాలతో, ఆదాయంలో లేని మసీదులలో పని చేస్తున్న ఇమాములు,మౌజానులకు నెలనెలా గౌరవ వేతనాలు చెల్లించాలనే ఆదేశాలను ప్రభుత్వం ప్రకటించిందని,కావున ఇంతరకు నమోదు కాని మసీదులకు సంబంధించి బ్యాంక్ కాతా,దాని సంబంధిత పత్రాలతో పాటు నెల్లూరు జిల్లా వఖ్ బోర్డు కార్యాలయంలో అందజేయాలని కోరారు.

## సంక్షేమం,అభివృద్ధి వైసీపీ లక్ష్యం : కాకాణి

**ముత్తుకూరు,మార్చి11,ప్రభాతవార్త** ఈ నెల 13వ తేదీన జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎమ్మెల్సీ అభ్యర్థులను ఆశీర్వదించి గెలిపించాలని వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి అన్నారు.శనివారం ముత్తుకూరు మండలంలోని బ్రహ్మదేవం పంచాయతీలో 4వరోజు గడపగడపకి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనతరం లింగాయపాలెంలో విలేకర్లతో మాట్లడుతూ అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అర్హులందరికీ సంక్షేమ పథకాలుఅందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి అని అన్నా రు.సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు తమ సమస ్యలను పరిష్కరిం చేందుకు దగ్గరైందన్నారు.రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా జగన్‌మోహన్‌రెడ్డికి బ్రహ్మరథం పడుతున్నార న్నారు.ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను 98.5శాతం నిర్వహించారన్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మెట్టా విష్ణువర్ధ న్‌రెడ్డి,జడ్పిటిసి బందెల వెంకటరమణయ్య,మండల ఉపాధ్యక్షుడు చిన్నపురెడ్డి,వైసిపి నాయకులు నెల్లూరు శివప్రసాద్,శ్రీధర్‌రెడ్డి,కోఆప్షన్ సభ్యులు జమీల్,అగ్ని,కట్టా సుబ్రహ్మణ్యం,సర్పంచ్ ఆలపాక సీనయ్య, మామిడాల శ్రీనివాసులు పాల్గొన్నారు.



## కోనలో వైభవంగా స్వామి వారి జన్మనక్షత్ర వేడుకలు

**పెంచలకోన(రాపూరు),మార్చి11ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి వారి జన్మనక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా శనివారం స్వామి వారికి జన్మనక్షత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో బాగంగా తెల్లవారుజామున4.30 నిమిషాలకు స్వామి వారి మూలమూర్తికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. అనంతరం మూలవిరాట్‌కు చందనాలంకారం,నిర్వహించారు. అనంతరం ఉదయం 9 గంటలకు ప్రత్యేకంగా స్వామి వారికి శాంతి హోమం నిర్వహించారు. ఉదయం 11గంటలకు స్వామి వారి నిత్య కళ్యాణ మండపంలో స్వామి,అమ్మవార్ల కళ్యాణం వేద పండితులు,వేదమంత్రాలతో శాస్త్రోక్తంగానిర్వహించారు. అనంతరం సాయంత్రం 6 గంటలకు స్వామి వారిని స్వర్ణ గరుడవాహనంపై వుంచి కోనలో వైభవంగా గరుడసేవ క్షేత్రోత్సవం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గోని స్వామి వారిని దర్శించుకోనిపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా నెల్లూరుకు చెందిన గౌరవరపు పెంచల నరసా రెడ్డి,పద్మావతమ్మ దంపతులు వ్యవహరించారు. ఆలయ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, ఆలయ సహాయక కమీషనర్ కోవూరు జనార్ధన్ రెడ్డి,ఆలయ ప్రధానార్చకులు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి ల పర్యవేక్షణలో స్వామి వారి జన్మనక్షత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు.



## త్వరలో డాక్టరేట్ అందుకోనున్న మంత్రి కాకాణి

**వెంకటాచలం మార్చి 11 ప్రభాతవార్త** ఎలాంటి హంగు ఆర్బాటం లేకుండా,మంత్రి హోదాను పక్కనపెట్టి సాదరణ విద్యార్థిగా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి శనివారం విక్రమ సింహపురి విశ్వవి ద్యాలయాని చేరుకున్నారు.పిహెచ్,డి,కి సంబదించిన ధీసిస్‌ను మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి స్వయంగా యూనివర్శిటికి వెళ్లీ అందజేశారు. రెవల్యూషన్ అండ్ ఎమర్జెన్సీ పంచాయతీరాజ్ సిస్టం ఆంధ్రప్రదేశ్, నెల్లూరు జిల్లాను యూనిట్‌గా తీసుకోని రిసెర్చ్ చేయటం జరిగిందన్నారు.నాకు అవకాశము ఇవ్వడం టైటిల్ రావడం జరిదిందన్నారు. పిహెచ్,డికి సంబదించి ఎనాలసిస్‌ని కూడ పూర్తి చేయడం జరిగిందని,వైవా ఒక్కటే ఉందిని మంత్రి కాకాణి తెలియజేశారు.అనంతరం మంత్రి కాకాణి మాట్లడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దేశములో ఎక్కడ లేని విదంగా నూతనమైన ఒరవడిని ఆంధ్రరాష్ట్రంలో సచివాలయ వ్యవస్దను ఏర్పాటు చేశారన్నారు.సచివాలయ వ్యవస్ద ద్వారా అందిస్తున్న పదకాలు,పూర్తిగా రూరల్ ప్రాంతములో ఉండే వెనుకబడిన అభివృద్ధి చెందిన మండలను ఎంపీక చేసి డేటాను కలెక్ట్ చేయడం జరిగిందన్నారు.ఉద్యోగులు రైటైర్డ్ ఉద్యోగులు నుంచి డేటాను స్వేకరించామన్నా రు. ఆంధ్రరాష్ట్రంలో నూతన ఒరవడికి ఏవిదంగా శ్రీకారం చుట్టారో ప్రజలల్లో ఏవిదమైన బావలు ఉన్నాయూ అనే విషయాలు తెలియజేశామన్నారు.నాకు గైడ్‌గా వ్యవహరించిన సుజ నాయర్, మదుమతి,ఇతర శిబ్బందికి ప్రత్యేక అబీనందనలు తెలిపారు.



## మాలకొండ ఆదాయం రూ.7.5లక్షలు

వలేటివారిపాలెం మార్చి 11, ప్రభాతవార్త మండలంలోని మాలకొండ నందలి శ్రీమాల్యాద్రి లక్ష్మీనర సింహస్వామివారిని శనివారం పలువురు భక్తులు దర్శించుకున్నారు. తద్వారా సా ్వమివారికి రూ.8,84,363ల మేర ఆదాయం సమకూరింది.ఆలయ ప్రధాన అర్చకులు గౌరీ నరసింహాచార్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అ ందచేశారు.భక్తుల సందర్శనతో స్వామివారికి అష్టోత్తర పూజల వలన రూ.4520లు,కుంకుమార్చన పూజల ద్వారా రూ.24,360లు, వివాహాల నిర్వహణ వలన రూ.6,000లు, తలనీలాలు టిక్కెట్లు వలన రూ.31,050,వాహనపూజల వలన రూ.1,900లు, ప్రత్యేకదర్శనం రూ.2,03,800లు,స్థలపురాణం పుస్తకముల అమ్మకం వలన రూ.1,360లు,రూముల అద్దెలు రూ.33,800లు, కవర్లు అమ్మకం వలన రూ.5,100లు,అన్నదానం నిమిత్తం రూ.3,73,038లు,లడ్డుప్రసాదం అమ్మకాల వలన రూ.1,81,655లు విరాళాలు .18,050లు చొప్పున స్వామి వారికి భక్తులు సమర్పించారు. ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కె.బి శ్రీనివాసరావు ఆలయ ఏర్పాట్లును పర్యవేక్షించారు.ఆలయ పరిధిలో నిర్వహిస్తున్న నిత్యశనివార అన్నదాన కార్యక్రమం భక్తులకు ఎంతో మేలు చేకూర్చింది.

## వైసిపి అభ్యర్థులకోసం చైరపర్సన్ మోర్ల సుప్రజ ప్రచారం

**బుచ్చి మార్చి 11 ప్రభాతవార్త:** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని నాలుగోవార్డు లో ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి బలపరచిన పట్టభద్రుల మరియు ఉపాధ్యాయ ఎంఎల్సి అభ్యర్థులను గెలిపించాలని కోరుతు పురపాలక సంఘం చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ ఓటర్లను కోరారు.కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి సూచనలు మేరకు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.పట్టభద్రులు,ఉపాధ్యాయుల ఎంఎల్సి అభ్యర్థులు పేర్నాటి శ్యాం ప్రసాద్‌రెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిలను గెలిపించావాలని ఆమె కోరారు.ఈకార్యక్రమంలో ఆమె వెంట బుచ్చిరెడ్డిపాళెం మండల వైయస్ఆర్‌సిపి ఎస్‌సి సెల్ అధ్యక్షులు బట్టా విల్సన్, వైసిపి నాయకురాలు బట్టా ప్రవల్లిక, పరదేశి చిన్నయ్య, కృష్ణా,నరేష్, కార్తీక్,సందీప్, దయాకర్ తదితరులున్నారు.

## ఆర్ఎస్ఆర్‌లో క్యాంపస్ సెలక్షన్స్



**బిట్రగుంట, మార్చి 11 ప్రభాతవార్త:** బోగోలు మండలం కడనూతలలోని ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం బెంగుళూరుకు చెందిన ట్యాప్ అకాడమి సంస్థ చేత ప్రాంగణ ఎంపికలు నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వీరనారాయణరెడ్డి తెలిపారు. ఈ క్యాంపస్ సెలక్షన్స్‌లో మొత్తం 135 మంది విద్యార్థులు పాల్గొనగా రాత పరీక్ష, కోడింగ్ పరీక్ష, మౌఖిక పరీక్ష అనంతరం 14 మంది ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఇందులో తమ కళాశాల నుంచి 9 మంది, కావలి డిబిఎస్ కళాశాల నుండి 5 మంది ఎంపికయ్యారన్నారు. ఎంపికైన విద్యార్థులకు శిక్షణ అనంతరం మూడున్నర లక్షల రూపాయల వేతనంతో ఉపాధి అవకాశాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎంపికైన విద్యార్థుల్ని కళాశాల డైరెక్టర్ రాజారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎవో ఆర్.వి.రమణారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## వైసిపి అభ్యర్థులను గెలిపించండి

**సీతారామపురం మార్చి 11 ప్రభాతవార్త:** తూర్పు రాయలసీమ పట్టభద్రుల వైసిపి ఎంఎల్సి అభ్యర్థి పేర్నేటి శ్యాంప్రసాద్‌రెడ్డి ,ఉపాధ్యాయ ఎంఎల్సి అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిలకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యదిక మెజార్టీతోగెలిపించాలని ఓటర్లను రాష్ట్ర బిసి కార్పోరేషన్ డైరక్టర్ వైసిపి రాష్ట్ర పంచాయితీరాజ్ వింగ్ కార్యదర్శి పిసి అల్లూరు రాజు కోరారు. శనివారం సీతారామపురంలోని పలువురు గ్రాడ్యువేట్లను,టీచర్లను ఆయన కలిసి ఓట్లను అభ్యర్థించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు జిల్లాకు చెందిన ఇద్దరు ఎంఎల్సి వైసిపి అభ్యర్థులు యువకులు విద్యావంతులని వారిని గెలిపించుకొని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కానుక ఇద్దామని అన్నారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పవన్‌కళ్యాణ్ ఆశయాలకు దగ్గరగా వుండే పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలి

**కావలి రూరల్, మార్చి 11 ప్రభాతవార్త:** జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ ఆశయాలకు దగ్గరగా వుండే ప్రొగ్రెసివ్ డెమాక్రటిక్ ఫ్రంట్ బలపర్చిన తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పొక్కిరెడ్డి బాబురెడ్డిని, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డిలకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కావలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్ తెలిపారు. కావలి పట్టణంలో శనివారం పిడిఎఫ్ నాయకులతో కలిసి అళహరి సుధాకర్ పిడిఎఫ్ బలపర్చిన ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని సుడిగాలి పర్యటన చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడారు. పవన్‌కళ్యాణ్ ఆశయాలకు దగ్గరగా వుండే పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వడం జరిగిందని తెలిపారు. వైసిపి ప్రభుత్వానికి ధీటుగా నిలబడి పోరాడే సత్తా పిడిఎఫ్ అభ్యర్థులకు వుందని తెలిపారు. జనసేన పార్టీ మద్దతు ఇచ్చిన పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సమ్మను వెంకట సుబ్బయ్య, కావలి పట్టణ అధ్యక్షులు రిషికేష్, నాయకులు పొబ్బా సాయి, తదితర నాయకులు పాల్గొని ప్రచారం చేశారు.

## యంఎల్‌సి , పట్టబద్రుల ఎన్నికలకు అన్న ఏర్పాటు పూర్తి

**కలిగిరి, మార్చి11, ప్రభాతవార్త;** 13న జరిగే తూర్పు రాయలసీమ యంఎల్‌సి, పట్టబద్రులు ఎన్నికలకు అన్నిఏర్పాట్లు పూర్తయినట్లు ఎఇఆర్‌ఓ రాజు తెలిపారు.కలిగిరి మండలంలో గ్రాడ్యేటర్ ఓటర్లు 1617మంది,టీచర్‌ఓటర్లు 53మంది ఉన్నారన్నారు.వీరు ఓటు ఉపయోగించుకునేందుకు కలిగిరిలో మొత్తం 3 బూతులు గ్రాడ్యేటర్‌ఓటర్లకోసం రెండుబూతులు, టీచర్ ఓట్లుకోసం ఒకబూతు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

## ప్రభుత్వం చెప్పే మాయమాటలను ఉద్యోగస్తులు నమ్మవద్దు

**కోవూరు, మార్చి11 ప్రభాతవార్త :** శాసనమండలి ఎన్నికలను పురస్కరించుకుని ప్రభుత్వం తమ అనుకూల ఉద్యోగ సంఘాల ద్వారా మార్చి నెలాఖరులో ఉద్యోగస్తుల బకాయిలు చెల్లిస్తాం.. ఏప్రిల్ 1వ తేదిన జీతాలు చెల్లిస్తామంటూ ప్రకటనలు గప్పిస్తున్నారని, ఉద్యోగస్తులు వాటిని నమ్మవద్దని మాజీ సర్పంచ్ అశోక్‌రెడ్డి పేర్కొన్నారు. కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామంలోని కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ ఈ శాసనమండలి ఎన్నికల్లో ఏ విధంగా అయినా తమ అభ్యర్థులను గెలిపించుకోవాలని అధికార పార్టీ విశ్వ ప్రయత్నాలు చేస్తుందన్నారు. ఉద్యోగస్తులకు అది ఇస్తాం.. ఇది ఇస్తాం అంటూ మాయమాటలు చెప్తుందని, వాటిని నమ్మే పరిస్థితిలో ఎవరూ లేరన్నారు. ఇప్పటికే ప్రభుత్వ నిజ స్వరూపం ఉద్యోగస్తులకు పూర్తిగా అర్థమయిందన్నారు. మరలా వారు ప్రభుత్వ మాయలో పడరని కరాకండిగా పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో అధికార పార్టీకి ఓటమి తప్పదని పేర్కొన్నారు. పనిచేసే వారినే గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు నాగరాజు, సీనియర్ టీడీపీ నాయకులు రవీంద్రరెడ్డి, ఆదిశేషారెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు జహంగీర్, తదితరులు ఉన్నారు.

## వైసీపీ అభ్యర్థులను గెలిపించాలి

**ఇనమడుగు (కోవూరు), మార్చి11 ప్రభాతవార్త :** తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బలపరిచిన అభ్యర్థులు పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, శ్యామ్ ప్రసాద్‌రెడ్డిలను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరుతూకోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి సూచనల మేరకు వైసీపీ నాయకులు సుధీర్‌రెడ్డి, వంశీధర్‌రెడ్డిలు పేర్కొన్నారు. కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో ఉపాధ్యాయులు , పట్టభద్రుల ఇంటికి వెళ్లి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నేతలు కైలాసం చంద్రారెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, నాగేశ్వరరావు, వై. మీరారెడ్డి, తదితరులు ఉన్నారు.

## ప్రపంచంలో భారతదేశాన్ని విశ్వగురువుగా చేస్తున్న ప్రధాని మోడీ

**కావలి, మార్చి 11 ప్రభాతవార్త:** ప్రపంచంలో భారతదేశాన్ని విశ్వగురువుగా చేసే ప్రయత్న దిశగా ప్రధాని నరేంద్ర మోడీ అహర్నిశలు పాటుపడుతున్నారని బిజెపి జాతీయ కార్యదర్శి సత్యకుమార్ తెలిపారు. కావలి పట్టణంలోని విట్స్ కళాశాలలో శనివారం చేపట్టిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో సత్యకుమార్ ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. ఈ దేశంలో బిజెపి అధికారం చేపట్టినప్పటి నుండి దేశాభివృద్ధి కోసం ప్రధాని నరేంద్ర మోడీ కృషి చేస్తున్నారన్నారు. తూర్పురాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కుట్టుబోయిన బ్రహ్మానందం, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సన్నారెడ్డి దయాకర్‌రెడ్డిలకు ప్రథమ ప్రాధ్యానత ఓటు వేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కరోనా సంక్షోభం తర్వాత ప్రపంచ దేశాలన్ని ఆర్థిక సంక్షోభంలో తలమునకలయ్యాయన్నారు. ఆ సమయంలో మన భారతదేశం మాత్రం ఆర్థికంగా బలంగా వుందని గుర్తు చేశారు. గతంలో శాసనమండలి ఎన్నికలకు అభ్యర్దులను మేధావుల్ని, విద్యావంతుల్ని ఎంపిక చేసేవారన్నారు. అయితే ప్రస్తుతం అవినీతి కుంభకోణాల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తుల్ని శాసనమండలి ఎన్నికల్లో దించడం అత్యంత దారుణం, బాధాకరమన్నారు. జనతా పార్టీ సభ్యులు ఈ ప్రాంతం నుండి శాసనమండలిలో ప్రాతినిధ్యం వహించారన్నారు. బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్దుల్ని గెలిపించి శాసనమండలికి పంపి అభివృద్ధికి పాటుపడాలని ఆయన ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కుట్టుబోయిన బ్రహ్మానందం మాట్లాడుతూ ఈ నెల 13వ తేదిన జరుగుతున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రథమ ప్రాధాన్యత ఓటును తనకు వేసి గెలిపించాలన్నారు. జవహర్ భారతి, విశ్వోదయ విద్యాసంస్థలతో వున్న అనుబంధాన్ని ఆయన గుర్తు చేశారు. శాసనమండలిలో ఈ ప్రాంత వాణిని వినిపించే అవకాశాన్ని కల్పించాలని కోరారు. ప్రైవేట్ పాఠశాలలో, కళాశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయ, అధ్యాపకులకు ఉద్యోగ భద్రతతో పాటు కనీస వేతనం అమలయ్యేలా పాటుపడతానన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్, కిసాన్ మోర్చ జాతీయ ఉపాధ్యక్షులు సురేష్‌రెడ్డి, ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి అంచిపాక కమల, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు కందుకూరు వెంకట సత్యనారాయణ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వింతా రంగారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కబర్దీ తదితరులు పాల్గొని మాట్లాడారు.

## పనిచేసే వారినే గెలిపించాలి

**కోవూరు, మార్చి11 ప్రభాతవార్త :** తూర్పు రాయలసీమ పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ కంచర్ల శ్రీకాంత్‌ను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ కోవూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ నేత టి. అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం పోతిరెడ్డిపాలెం గ్రామంలో విస్తృత ప్రచారం చేపట్టారు. పనిచేసే వారినే గెలిపిస్తే సమస్యల పరిష్కారానికి వారు కృషి చేస్తారని ఈ సందర్భంగా కోవూరు మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి వై. నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఏ. కృష్ణప్రసాద్, కె. ఆదిశేషారెడ్డి, జి. రవీంద్రరెడ్డి, సీహెచ్ సుబ్బరామిరెడ్డి, ఏ. మల్లికార్జున్‌రావు, జీవీ నాగరాజు, శ్రీనివాసులురెడ్డి, శ్రీకాంత్, భరత్, వెంకటేశ్వర్లు, జహంగీర్, తదితరులు ఉన్నారు.

## పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి

**అనంతసాగరం, మార్చి11ప్రభాతవార్త:** పిడిఎఫ్ తరపున పోటీ చేస్తున్న ఎమ్మెల్సీ అభ్యర్థులు అయిన పట్టభద్రుల అభ్యర్థి మీగడ వెంకటేశ్వర్లురెడ్డి, ఉపాధ్యాయ అభ్యర్థి బాబురెడ్డిలను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని శనివారం అనంతసాగరంలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్డాఉతూ శాసనమండలి లో నిరుద్యోగ, చిరుద్యోగ సమస్యల పరిష్కారం కోసం ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ వెట్టిచాకిరి విధానం రద్దుకోసం ,రెగ్యులర్ ప్రభుత్వ ఉద్యోగాల కోసం , సిపిఎస్ రద్దు చేసి ఒపిఎస్‌ను పునరుద్ధరణ చేయాలని పోరాటం చేస్తున్న ఎమ్మెల్సీలుకేవలం పిడిఎఫ్ తరపున గెలిచిన వారు మాత్రమేనన్నారు. ప్రతి ఒక్కరూ పట్టభద్రుల, ఉపాధ్యాయ పిడిఎఫ్ అభ్యర్థులను తమఓటు వేసి గెలిపించాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లురెడ్డి, యుటిఎఫ్ నాయకులు, ఎమ్మెల్సీ ఎన్నికల కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ ఎస్.డి.వలిఅహ్మద్, యుటిఎఫ్ మండల కార్యదర్శి సాధిక్, జెవివి నాయకులు వేము పెంచలయ్య, సిఐటియు అనంతసాగరం మండల కార్యదర్శి అన్వర్‌బాషా, యుటిఎఫ్ నాయకులు అల్తాఫ్, రహంతుల్లా తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ఆర్‌సిపి ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి

**అనంతసాగరం,మార్చి11ప్రభాతవార్త:** తూర్పు రాయలసీమ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్ఆర్‌సిపి అభ్యర్థులను ఆశీర్వదించాలని అనంతసాగరం మండల జడ్పీటిసి సభ్యులు రాపూరు వెంకటసుబ్బారెడ్డి , సీనియర్ నాయకులు ఊరిబిండి ప్రభాకర్‌రెడ్డి ఉపాధ్యాయులను, పట్టభద్రులను కోరారు. వైఎస్ఆర్‌సిపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డికి మద్ధతుగా శనివారం జడ్పీటిసి సభ్యులు రాపూరు వెంకటసుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు ఊరిబిండి ప్రభాకర్‌రెడ్డి మండల నాయకులతో కలిసి అనంతసాగరంలోని శాంతినికేతన్ స్కూల్, వికాస్ కాలేజ్, స్కూల్, లిటిల్ ఏంజెల్స్ స్కూల్‌లో ప్రచారం నిర్వహించారు. ఉపాధ్యాయులకు, పట్టభద్రులకు కరపత్రాలను అందజేసి మొదటి ప్రాధాన్యతా ఓటు 1కివేసి గెలిపించాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో మండలాధ్యక్షురాలు పెయ్యల సంపూర్ణ, మండల సచివాలయ కన్వీనర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి, క్రీడాభివృద్ధి డైరెక్టర్ కాలువ నర్సింహులు, మండల వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## జోరుగా ముత్తుకూరులో టిడిపి ప్రచారం

**ముత్తుకూరు,మార్చి11,ప్రభాతవార్త:** ముత్తుకూరులో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమిరెడ్డి చ ంద్రమోహన్‌రెడ్డి జోరుగా ప్రచారం నిర్వహించారు.ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కంచర్ల శ్రీకాంత్‌ను గెలిపించాలని ముత్తుకూరు బజార్ సెంటర్లో కరపత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనలో అరాచకాలు ఎక్కువైయ్యాయని,దీనిని ప్రజలు గమనిస్తున్నారన్నారు.ఈ కార్య క్రమంలో మండల కన్వీనర్ పల్లంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి,శ్రీధర్‌రెడ్డి,మునుర్దీన్,కోదండరామయ్య,రాగాల శివకృష్ణ,ఎ.ఏడుకొండలు,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి అభ్యర్దులను గెలిపించండి

**సీతారామపురం మార్చి 11 ప్రభాతవార్త:** కడప,ప్రకాశం,నెల్లూరు పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికలలోటిడిపి అభ్యర్ది కంచెర్ల శ్రీకాంత్‌కు తొలి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఉదయగిరి టిడిపి ఇన్‌చార్చి పొన్నుబోయిన చెంచలబాబుయాదవ్ కోరారు. సీతారామపురం మండలంలోపలు గ్రామాలలో శనివారం వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగాఉపాధ్యాయులు,పట్టుభద్రులను కలిసి టిడిపి అభ్యర్దికి ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మండ కన్వీనర్ కప్పా ప్రకాబాకర్‌రాజు ,నాయకులు గాజుల పల్లి చంద్రారెడ్డి, రఘు,గుర్‌రెడ్డి, అల్లూరయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో ఒంటేరు

**వింజమూరు, మార్చి11ప్రభాతవార్త:** వైఎస్ఆర్‌కాంగ్రెస్‌పార్టీ బలపరచిన పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీల గెలుపుకు కావలి మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర వైసిపి రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు ఒంటేరు వేణుగోపాల్‌రెడ్డి ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపుకోసం వైసిపి నాయకులతో కలసి మండలంలో శనివారం ప్రచారం నిర్వహించారు. మండలంలోని బుక్కాపురం, ఆరవీటికిస్తీపురం, చంద్రపడియ పంచాయతీల్లో ని పలు గ్రామాల్లో పట్టభద్రులను, ఉపాధ్యాయులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఈకార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, మాజీ వైసిపి కన్వీనర్ మలిరెడ్డి విజయకుమార్‌రెడ్డి, బుక్కాపురం సర్పంచ్ చెరుకు రసూల్, ఎ.కిస్తీపురం సర్పంచ్ దాట్ల రమణారెడ్డి, బుక్కాపురం ఎంపిటిసి సభ్యురాలు కాటం ప్రసన్న, వైసిపి నాయకులు మెట్టుకూరు భాస్కర్‌రెడ్డి,నరసారెడ్డి, బోరెడ్డి గంగాధర్‌రెడ్డి, కాటం శ్రీనివాసులు, చెరుకూరు లక్ష్మి ,ఎకిస్తీపురం మాజీ సర్పంచ్ పెంచలరెడ్డి, ఎ.నర్సింహారెడ్డి, యానాదిరెడ్డి, ఎం.కొండారెడ్డి , ఎ.పెంచలరెడ్డి తదితరులు పాల్గొన్నారు .

## కావలి డివిజన్ 10 మండలాల్లో 36 పోలింగ్ కేంద్రాలు



**కావలి, మార్చి 11 ప్రభాతవార్త:** కావలి రెవెన్యూ డివిజన్ పరిధిలోని పది మండలాల్లో 36 ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని కావలి ఆర్డీవో శీనానాయక్ తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ నెల 13వ తేది జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్దం చేశామని ఆయన తెలిపారు. ఈ పది మండలాలకు సంబంధించి 21 వేల 388 పట్టభద్రులు, 1489 మంది ఉపాధ్యాయులు ఓటు హక్కును ఉపయోగించుకుంటారన్నారు. పట్టభద్రులకు 26 పోలింగ్ కేంద్రాలు, ఉపాధ్యాయులకు 10 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం ప్రతి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేశామన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి 152 మంది పోలింగ్ సిబ్బందిని నియమించామన్నారు. కావలి డివిజన్‌ను ఐదు సెక్టార్లు, ఐదు రూట్స్‌గా ఏర్పాటు చేశామన్నారు. సెక్టార్లు, రూట్ ఆఫీసర్స్‌ను నియమించామన్నారు. పోలింగ్ కేంద్రాల్ని తహశీల్దార్లు పర్యవేక్షిస్తారన్నారు. ఎంపిడివోలు యంసిసి కమిటీలు పర్యవేక్షిస్తాయన్నారు. ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు పోలింగ్ మెటీరియల్‌తో ఆయా పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది తరలివెళ్తారన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగేలా అన్ని చర్యలు చేపట్టమన్నారు.

## వ్యక్తి గత విమర్శలు చేయటం దారుణం



**వెంకటాచలం మార్చి 11 ప్రభాతవార్త:** మా నాయకుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి గురించి అవాకులు,చవాకులు, పేల్చుతామంటే చూస్తూ ఊరుకోమని మండల టిడిపి అద్యక్షులు గుమ్మడి రాజా యాదవ్ ఆరోపించారు.వెంకటాచలంలో టిడిపి కార్యలయంలో విలేకర్లు సమావేశము ఏర్పాటు చేసి మాట్లడారు.సర్వేపల్లిలో సోమిరెడ్డి హయంలోనే అభివృద్ధి జరిగిందన్నారు.మా నాయకుడు సోమిరెడ్డిని విమర్శించే స్దాయి వైసిపి నాయకులకు లేదన్నారు.పట్టుబద్రులు ఎమ్మెల్సి ఎన్నికలలో టిడిపి బలపరిచిన అభ్యర్ది కంచర్ల శ్రీకాంత్‌ను గెలిపించాలని కోరారు.అందరు నాయకులు దగ్గర ఉండి ఎమ్మెల్సి ఎన్నికల్లో ఓట్లు వేయించాలని సూచించారు.ఈకార్యక్రములో నాగార్జున్‌రెడ్డి బుజ్జయ్య పఠాన్ ఖ్యాయమ్‌ఖాన్, చెన్నకృష్ణయ్య,మందల మణి, అశోక్, తదితరులు పాల్గోన్నారు.

## సురేష్‌ను స్ఫూర్తిగా తీసుకోండి - ప్రిన్స్‌పాల్

**చేజర్ల, మార్చి11ప్రభాతవార్త:** మండలంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు అవసరమైన పరిక్షా సామాగ్రిని మండలంలోని అన్ని పాఠశాలలకు అందజేసిన యువకుడు పలసాని సురేష్‌రెడ్డిను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని ఆదూరుపల్లి అంబేద్కర్ గురుకులపాఠశాల ప్రిన్స్‌పుల్ భీమవరపు శైలజాకుమారి పేర్కొన్నారు. శనివారం ఆదూరుపల్లి గురుకుల పాఠశాలలోని 10వ తరగతి చదువుతున్న 80మంది విద్యార్థులకు పరిక్ష అట్ట, స్కేల్, రెండు పెన్‌లు, పెన్సిల్, షాప్‌నర్, ఎరేజర్‌లను అందజేశారు. చిన్నతనంలోనే 10మందికి ఉపయోగపడే పనులు చేయాలన్న ఆలోచన రావడం శుభపరిణామమన్నారు. విద్యార్థులందరిపై నమ్మకంతో సురేష్‌రెడ్డి చేసిన ధాతృత్వాన్ని మరిచిపోకుండా 10వ తరగతిలో మంచి ఫలితాలు తీసుకురావాలని విద్యార్థులను కోరారు. అనంతరం సురేష్ రెడ్డి మాట్లాడుతూ తనది చేజర్ల మండలం రెడ్డివారికండ్రిక గ్రామమని , మండలంలోని విద్యార్థులందరికీ ఉపయోగపడే మంచి కార్యక్రమాన్ని చేయాలనుకున్న తరుణంలో 10వ తరగతి విద్యార్థులకు పరిక్షా టైమ్‌టేబుల్ రావడంతో అందరికి అవసరమైన పరిక్షా సామాగ్రిని ఇవ్వాలని నిర్ణయించుకొని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ఆదూరుపల్లి, చేజర్ల, తూర్పుకంభంపాడు, తూర్పుపల్లి, అబ్బూరుమహాలక్ష్మమ్మ జిల్లాపరిత్ ఉన్నతపాఠశాల మాముడూరు, బొద్దులూరు సుబ్బరామానాయుడు జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల నాగులవెలటూరులలో చదివే 10వ తరగతి విద్యార్థులందరికీ పరిక్షాసామాగ్రిని అందజేశానన్నారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ గురుకుల పాఠశాల వైస్‌ప్రిన్స్‌పాల్ నాగలలిత, సిఆర్‌పిలు పి.మల్లిఖార్జునరావ్, ఎన్.శ్రీనివాసులు, డేటా ఎంట్రీ ఆపరేటర్ చీర్ల ప్రసాద్, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## టిడిపి నేతల శవ రాజకీయాల్ని ప్రజలు గమనిస్తున్నారు !



**కావలి, మార్చి 11 ప్రభాతవార్త:** కావలి నియోజకవర్గంలో టిడిపి నేతలు శవ రాజకీయాలు చేస్తున్నారు ప్రజలు గమనిస్తున్నారని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కావలి ఎమ్మెల్యే నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన టిడిపి నేత మాలేపాటిపై విరుచుకుపడ్డారు. అభివృద్ధి గురించి మాట్లాడలేని ఈ టిడిపి నేతలు పనిగట్టుకొని విమర్శలు చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మ్యానిఫెస్టో ప్రకారం 98 శాతం అభివృద్ధి చేసి చూపించారన్నారు. రూరల్ మండలంలో బట్లదిన్నె రోడ్డు నాసిరకంగా వుందని ఒక కెమెరా పెట్టుకొని తిప్పుతూ ఉనికి కోసం తిప్పలు పడుతున్నారన్నారు. గత తెలుగుదేశ ప్రభుత్వ పాలనలో ఈ రోడ్ల అభివృద్ధి కనపడలేదా ఆనాడు సంకలు నాకుతున్నారా అంటూ ఎమ్మెల్యే మండిపడ్డారు. ఈ నియోజకవర్గంలో గడపగడపకు వైసిపి కార్యక్రమంలో ప్రజలు తనకు అపూర్వస్వాగతం పలుకుతున్నారన్నారు. ఓర్వలేని ఈ తెలుగుదేశం పార్టీ నేతలు శవ రాజకీయాలు చేస్తున్నారన్నారు. ఈ టిడిపి నేతలకు దమ్ము, ధైర్యం వుంటే జగనన్న అభివృద్ధి పథకాలు తమకు వద్దని చెప్పమనండని చూస్తామని హెచ్చరికలు చేశారు. మందు తాపించి ఇళ్ల ముందు పడేయడం, చెరువుల్లో చేపల్ని అడ్డుకోవడం ఇటువంటి శవరాజకీయాలు చేస్తున్నారన్నారు. మీ ఆటలు ఏ మాత్రం సాగవన్నారు. రానున్నది కూడా జగనన్న ప్రభుత్వమేనన్నారు. కొండబిట్రగుంట అభివృద్ధి 80 కోట్లతో చేపడుతున్నామన్నారు. ఈ టిడిపి నేతలు చందాలు ఇచ్చి అభివృద్ధికి పాటుపడతామంటే మేము ఏమైనా కాదంటామా అంటూ ఎమ్మెల్యే తెలిపారు. కొండబిట్రగుంటలో మానవతప్పిదంతో రథం కూలిపోతే వైసిపిపై విమర్శలు చేస్తారా అంటూ ఆయన మండిపడ్డారు. ఈ సమావేశంలో బోగోలు మండల నేత మద్దిబోయిన వీరరఘుయాదవ్, దగదర్తి ఎంపిపి ప్రసాద్‌నాయుడు, కావలి వైసిపి నేత కుందుర్తి శ్రీనివాసులు తీవ్ర స్థాయిలో రెచ్చిపోతూ టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటికి వార్నింగ్‌లు ఇచ్చారు. ఈ సమావేశంలో వైసిపి నేతలు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, పందిటి కామరాజు, కుందుర్తి కామయ్య, గంధం ప్రసన్నాంజనేయులు, కనమర్లపూడి వెంకట నారాయణ, కనపర్తి రాజశేఖర్, మండలి వెంకట కృష్ణారావు, తదితర నేతలు టిడిపి నేతలపై విరుచుకుపడ్డారు. ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి జోలికి వస్తే సహించేది లేదని హెచ్చరికలు చేశారు.

## పకడ్బందీగా పబ్లిక్ పరీక్షలు-ప్రిన్సిపల్



**వలేటివారిపాలెం మార్చి 11, ప్రభాతవార్త :** చుండి మోడల్ స్కూలులో ఈ ఏడాది 190 మంది విద్యార్దులు పబ్లిక్ పరీక్షలకు హాజరుకానున్నట్లు ప్రిన్సిపల్ శ్రీవెంకటేశ్వర్ తెలిపారు.ఈ ఏడాది నూతనంగా పబ్లిక్ పరీక్షా కేంద్రం మంజూరైందన్నారు. 76 మంది పదవ తరగతి విద్యార్దులకు ఏప్రిల్ 3 నుంచి 18వ తేదీవరకు,114 మంది ఇంటర్ విద్యార్దులకు ఏప్రిల్ 15 నుంచి 21 వతేదీ వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ పరీక్షలను పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ తెలిపారు. ఇందుకు విద్యార్దులు, తల్లిదండ్రులు సహకరించాల్సిందిగా ఆయన సూచించారు.ఈ సందర్భంగా శనివారం విద్యార్దులకు హాల్‌టికెట్స్ అందచేశారు. విద్యార్దులకు పోలినేనిపాలెం పంచాయతీ వార్డు మెంబరు పరీక్షకు అవసరమైన రైటింగ్‌ప్యాడ్స్, పెన్స్ బహుకరించారు.

## గెలుపుపై ప్రధాన పార్టీల ధీమా

**వలేటివారిపాలెం మార్చి 11, ప్రభాతవార్త:** ఈ నెల మార్చి 13న జరిగే శాసనమండలి ఎన్నికల ప్రచారం శనివారం సాయంకాలం 5గంటలకు ముగిసింది. తూర్పురాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గ సభ్యుడిగా ఎంపిక కావడం నిమిత్తం అధాకార ప్రతిపక్షపార్టీల అభ్యర్దులతోపాటు 50మంది అభ్యర్దులు తమ తమ నామినేషన్‌లను దాఖలు చేశారు. ఇందులో ప్రధానంగా వైకాపా అభ్యర్దిగా పేర్నాటి శ్యాంప్రసాదరెడ్డి, తెదేపా అభ్యర్దిగా కంచర్ల శ్రీకాంత్ చౌదరి,బీజేపీ తరపున ఎస్ దయాకర్‌రెడ్డి, పీడీఎఫ్ అభ్యర్దిగా మీగడ వెంకటేశ్వరరెడ్డిలు ప్రధానంగా పోటీలోనూ, ప్రచారంలోనూ ఉన్నారు. కందుకూరు నియోజకవర్గంలో మొత్తం 8967మంది పురుషులు, 3952మందిస్త్రీలు, ఒకరు ట్రాన్స్‌జెండర్ వెరసి 12920మంది ఓటర్లు గ్రాడ్యుయేట్స్ ఓటర్లుగా నమోదైఉన్నారు. ఇందులో వలేటివారిపాలెం మండలంలో 1453మంది, లింగసముద్రంలో 1492మంది,2111 మంది,1799మంది చొప్పున ఉన్నారు.అయితే గత నెలరోజులుగా వలేటివారిపాలెం మండలంలోని గ్రామాల్లో ఆయా పార్టీల నేతలు స్దానిక నేతలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఇందులో వైసీపీ తరపున ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి, ఎంపీపీ మౌనిక, జెడ్పీటీసీ ఇంటూరి భారతి,ఆమె సలహాదారు హరిబాబు, మీడియా ప్రతినిధి పరిటాల వీరాస్వామి,వైసీపీ సీనియర్ నేతలు అనుమోలు వెంకటేశ్వర్లు,అనుమోలు లక్ష్మి నరసింహం, నాగిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, గుత్తా ఆంజనేయులు,యాళ్ల శివకుమార్‌రెడ్డి,సంజీవరెడ్డి, ఇరపని సతీష్‌లతోపాటు ఆయా గ్రామాల నేతలు, టీడీపీ నుంచి కందకూరు తెదేపా ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు మాదాల లక్ష్మినరసింహం, తెదేపా నేతలు గొట్టిపాటి హరికృష్ణ, బద్దిపూడి శిఖామణి, బెంజమన్, గట్టమనేని లక్ష్మినరసింహంలు, బీజేపీ తరపున పెయ్యల రమేష్ యాదవ్‌తోపాటు పలువురు నాయకులు పోటీ అభ్యర్దుల తరపున ముమ్మరం ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాలలోకివెళ్లినపుడు ఆ గ్రామపార్టీనేతలు,బీజేపీ నుంచి పీడీఎఫ్ నుంచి సీఐటీయూ నేతలు జీవీబీ కుమార్, టీచర్లు నేతలు ఎం హనుమంతరావు, శ్రీహరి,బోసుబాబు తదితరులు ముమ్మరంగా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. గెలుపుపై ధీమా !గెలుపుపై వైసీపీ, టీడీపీ,పీడీఎఫ్ అభ్యర్దులు గెలుపుపై ఎవరికి వారే ధీమా వ్యక్తం చేస్తున్నారు.ప్రధానంగా వలేటివారిపాలెం,లింగసముద్రం మండలాలో టీడీపీ ద్వితీయ శ్రేణి నేతలు తమకు మెజారిటీ లబిస్తుందన్న నమ్మకంతో ఉన్నారు.

## వైసిపి ఎంఎల్‌సీ ఆభ్యర్దుల గెలుపు కోసం విస్తృత ప్రచారం

**రాపూరు,మార్చి11ప్రభాతవార్త:** ఈ నెల 13వ తేది జరగనున్న ఎంఎల్‌సీ ఎన్నికలలలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బలపరిచిన పార్టీఅభ్యర్దుల గెలుపుకోసం రాపూరు యంపీపీ చెన్ను బాలకృష్ణా రెడ్డి ఆదేశాల మేరకు పెంచలకోన దేవస్థానం ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి,రాపూరు సోసైటీ ఛైర్మన్ చెన్ను బాస్కర రెడ్డి, జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు చిగురుపాటి ప్రసన్న, మండల వైసిపికన్వినర్ నల్లవడ్ల వెంకటరమణా రెడ్డిలు మండలంలోని ఇతర వైసిపి ముఖ్య నాయకులతో కలసి శనివారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బలపరిచిన తూర్పు రాయలసీమపట్టభద్రుల అభ్యర్ది పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డిని, ఉపాధ్యాయుల నియోజకవర్గానికి సంబందించి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిలకుమొదటీ ప్రాధాన్యతా ఓటు వేసి అత్యదిక మోజారిటితో గెలిపించాలని ఇందుకు సంబందించిన బ్యాలెట్ నమూనాను ఓటర్లకు ఆందజేసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా కండలేరుడ్యాం, శానాయపాళెం, పోకూరుపల్లి,తానంచర్ల, తూమాయి,నెల్లేపల్లి, గండూరుపల్లి, గిలకపాడు, చుట్టుపాళెం, బొజ్జనపల్లి, సిద్దవరం,పులిగిలపాడు, చెర్లోపల్లి, జోరేపల్లి, మద్దెల మడుగు సెంటర్, వెలుగోను,ఏపూరు, అకిలివలస,పెనుబర్తి, గోనుపల్లి, తెగచర్ల గ్రామాలలో ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలోగిలకపాడు,తూమాయి, బోజ్జనపల్లి ,అకిలివలస గ్రామ సర్పంచ్‌లు కేతా అమర్‌నాధ్ రెడ్డి,పైడిపూల చంద్రమోహన్,ఏటూరు నాగభూషణం రెడ్డి, చెన్ను పెంచల రెడ్డి, సిద్దవరం, రాపూరు బిట్ 2 యంపీటీసిలు పోలంరెడ్డి పెంచలరెడ్డి, రేవూరు రామచంద్రయ్య, మండల కో ఆప్షన్ సయ్యద్,నాయకులు బత్తిన వెంకటక్రిష్ణా రెడ్డి, మాలేపాటి రమణా రెడ్డి, మూరంరెడ్డి మధుసూధన్ రెడ్డి, సమయం ప్రసాద్, గడ్డంసంజీవ రెడ్డి, ఆందేన శంకర నారాయణ రెడ్డి, ఆందెన వెంకట రెడ్డి, కూనిపోగు కన్నయ్య, మాలేపాటి వెంకట రమణా రెడ్డి,మాజీ యంపీపీ ఇసళ్ల సూర్యప్రకాష్, మూరం రెడ్డి వినయ్ రెడ్డి,కేతా జనార్ధన్ రెడ్డి, కాంతి కుమార్ రాజు, బిల్లు వెంకటరత్నం,చింకర్ల రామయ్య,దేసు బాస్కర రెడ్డి,నల్లవడ్ల రాధాకృష్ణా రెడ్డి, పలువురు వైసిపి నాయకులు,కార్యకర్తలు వున్నారు.

## పోలింగ్ బూత్‌లు పరిశీలించిన అధికారులు



**బుచ్చి మార్చి 11 ప్రభాతవార్త** ఈనెల 13న జరగనున్న ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించి డిఎల్ఎన్ఆర్ హైస్కూల్‌లో పోలింగ్ బూత్‌లను తహసిల్దారు పద్మావతి, ఎంపిడిఒ నరసింహరావు,బుచ్చిరెడ్డిపాళెం ఎస్ఐ వీరప్రతాప్ పరిశీలించారు.ఈ సందర్భంగా తహసిల్దారు మాట్లాడుతు బుచ్చిరెడ్డిపాళెం నగరపాలకం పంచాయితీలో ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించి డిఎల్ ఎన్ఆర్ హైస్కూల్‌లో 5 బూత్‌లు ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు.ఉదయం 8 గంటల నుండి 4 గంటలవరకు పోలింగ్ జరగనున్నట్లు వారు చెప్పారు. 144 సెక్షన్ విధించినట్లు తెలిపారు.ఈకార్య క్రమంలో డిటి విజయ్‌కుమార్, అదికారులున్నారు.

## తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి




**కావలి రూరల్, మార్చి 11 ప్రభాతవార్త** తల్లిదండ్రులు పిల్లల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని కావలి సహాయ బిసి సంక్షేమాధికారి కె.సుధాకర్ తెలిపారు. కావలి బిసి బాలుర 1, 2 వసతి గృహం నందు శనివారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. 1వ వసతి గృహ సంక్షేమాధికారి సాల్మన్‌రాజు ప్రియ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి కావలి సహాయ బిసి సంక్షేమాధికారి కె.సుధాకర్ ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. తల్లిదండ్రులు వారి పిల్లలను సెలవుదినాలలో మీ గ్రామాలకు తీసుకెళ్లే పద్ధతి మార్చుకో వాలన్నారు. వసతి గృహంలోనే వుంచి చదువుపై శ్రద్ధ తీసుకునే విధంగా జాగ్రత్త వహించాలన్నారు. వసతి గృహలలో చదువుకున్న వారు ఎంతో మంది ఉన్నత స్థాయిలో వున్నారని వారందరిని ఆదర్శంగా తీసుకో వాలన్నారు. వసతి గృహ అధికారులు విద్యార్థులకు ప్రభుత్వం ఇస్తున్న మెనూ తప్పకుండా పాటించాలన్నారు. 10వ తరగతి విద్యార్థులకు త్వరలో పబ్లిక్ పరీక్షలు జరుగుతున్నందున ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వంద శాతం ఫలితాలను సాధించేందుకు కృషి చేయాలని కోరారు.ఈ సమావేశంలో విశ్రాంత వసతి గృహ సంక్షేమాధికారి ఎస్.కె.ఖాదర్‌బాషా, కావలి సంక్షేమాధికారి బండికోట చలపతిరావు, కొండాపురం సంక్షేమాధికారి యం.రవికుమార్, వసతి గృహ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా పోలీసులకు అవగాహన




**బుచ్చి మార్చి 11 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాలెం పోలీస్‌స్టేషన్‌లో మహిళా పోలీసులతో ఎస్ఐ వీర ప్రతాప్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారికి పలు సూచనలు ఇచ్చారు. గ్రామంలో ఎప్పటికప్పుడు సమాచారం స్వీకరించాలని అన్నారు. బాల్య వివాహాలపై ఎప్పటికప్పుడు పై అధికారులకు వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు.సమాజం పట్ల, జరుగుతున్న నేరాలు,ఘోరాలు పట్ల చిన్నపిల్లలకు అవగాహన కల్పించి వారు చెడు మార్గంలోకి వెళ్లకుండా చూడాలన్నారు. గ్రామంలో మహిళా పోలీస్ అనేది చాలా భాద్యతయుతమైనదని ఆయన సూచించారు.ఈకార్యక్రమంలో మండలంలోని మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## విద్యావంతుల ఓటు రాష్ట్ర అభివృద్ధికి చోటు

**కలిగిరి, మార్చి11, ప్రభాతవార్త;** విద్యావంతుల ఓటు రాష్ట్ర అభివృద్ధికి దోహద పడాలని మాజీ శాసన సభ్యులు,రాష్ట్ర వైయస్సార్ పార్టీ రాజకీయ సలహాదారులుఒంటేరు వేణుగోపాలరెడ్డి తెలిపారు. తూర్పు రాయలసీమ యంఎల్‌సి ఎన్నికల ప్రచారంలో బాగంగా ఒంటేరు నియోజకవర్గంలో సుడిగాలి పర్యటనలు చేస్తూ విద్యావంతుల్ని చైతన్య పరుస్తున్నారు. శనివారం నియోజకవర్గంలో బాగంగా కలిగిరి మండలంలో యంఎల్‌సి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర అభివృద్ధికోసం నిరంతరం పాటుపడుతున్నారు. ముఖ్యమంత్రి మెచ్చిన వ్యక్తులు తూర్పు రాయలసీమ యంఎల్‌సి, సట్టబద్రుల అబ్యర్థులు మన పేర్నాటిశ్యాంప్రసాద్‌రెడ్డి,పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిలు అన్నారు. అలాంటి వ్యక్తుల్ని అఖండ మెజార్టీతోగెలిపించి మన ముఖ్యమంత్రికి బహుమానం పంపుదామన్నారు.విద్యావంతులే ఈఎన్నికలను శాసిస్తారన్నారు. అలాంటివారు అబివృద్ధిని చూసి ఓటు వేయాలన్నారు. గత మూడున్నర సంవత్సరాలుగా రాష్ట్ర అభివృద్ధి పరుగుపెడుతుందన్నారు.ఈ మద్యకాలంలో విశాఖలో సమావేశంలో ఎన్నికంపెనీలు వచ్చాయో. ఎన్నికోట్లు పెట్టుబడులువచ్చాయో ఒకసారి చూస్తే జగన్ మార్క్ రాజకీయం కనపడుతుందన్నారు.దేశంలోనే జగన్‌మోహన్‌రెడ్డి ఒక ట్రెండ్ క్రియేట్ చేశారన్నారు.అలాంటి విజన్ ఉన్న నాయకునికోసం విద్యావంతులు, మేదావులు అదే జోష్‌తో పనిచేసి రాబోచే ఇన్నికల్లో అకండ మెజార్టీ సాదించాలని వైసిపి ఎదురులేదని నిరూపించాలనితెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు మెట్టుకూరిబాస్కర్‌రెడ్డి,నాయకులు, కార్యకర్తలు ,ప్రజలుపాల్గొన్నారు.

## ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి



**కోవూరు, మార్చి11 ప్రభాతవార్త :** కోవూరు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలోని పోలింగ్ బూత్‌లను శనివారం రూరల్ డీఎస్పీ వీరాంజనేయరెడ్డి నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ మొత్తం ఈ పాఠశాలలో పట్టభద్రులకు సంబంధించి 4 బూత్‌లు, ఉపాధ్యాయులకు సంబంధించి ఒక్క పోలింగ్ బూత్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సోమవారం జరిగే ఈ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరిచాలన్నారు. 144 సెక్షన్ అమలులో ఉంటుందని, ఎవరు కూడా రోడ్ల మీద గుంపులుగుంపులుగా ఉండరాదన్నారు. పోలింగ్ బూత్‌లో ఓటు వేసేందుకు వచ్చే వారు గుర్తింపు కార్డు స్లిప్పు తప్ప వేరే ఇతర వస్తువులు ఏమీ తీసుకురారాదన్నారు. ముఖ్యంగా వాటర్ బాటిళ్లు, సెల్‌ఫోన్లు అనుమతించే ప్రశక్తే లేద న్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తహ సీల్దార్ ఎం. పద్మజ, కోవూరు సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్సై డి. వెంకటేశ్వరరావు, ఎలక్షన్ డిప్యూటీ తహసీ ల్దార్ మధుసూదన్‌రావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రమణయ్య, పంచాయతీ కార్యదర్శి శివకుమార్‌లు ఉన్నారు.

## కరోనాను మించిన ప్రమాదం జగన్ పాలన



**నెల్లూరు మార్చి 11, ప్రభాతవార్త–వైద్యం** రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన చూస్తుంటే కరోనా కంటే ఎన్నోరెట్లు అతి ప్రమాదకరంగా పాలన తయారైందని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి ఆలపాటి.రాజేంద్రప్రసాద్, నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అబ్దుల్‌అజీజ్ పేర్కొన్నారు. శనివారం రూరల్ నియోజకవర్గంలో ఉన్న నారాయణ స్పెషాలిటీ ఆసుపత్రి కళాశాలలో పనిచేస్తున్న పట్టభద్రుల ఓటర్‌లతో విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో మాజీమంత్రి ఆలపాటి.రాజేంద్రప్రసాద్, అబ్దుల్‌అజీజ్‌లు సమావేశం నిర్వహించారు. మీరందరూ రాష్ట్రంలో ఒక భాగమని, రాష్ట్రం ఏమి అయితే మనకేంటి అన్న భావన ఉండకూడదని, రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్క పట్టభద్రుడు భాద్యతగా వ్యవహరించాలన్నారు. బ్రిటీష్ పాలనను జగన్ పాలన తలపిస్తోందన్నారు. మద్యం దుకాణాల ద్వారా రూ.40వేల కోట్లు వ్యాపారం జరుగుతుంటే కేంద్ర ప్రభుత్వం కళ్ళు మూసుకుని చూస్తుందన్నారు. యధారాజా తథా ప్రజా అన్న చందంగా స్థానిక ఎమ్మెల్యేలు కూడా జగన్ భాటలో అరాచకాలు సృష్టిస్తున్నారని వారు ఆరోపించారు. ఈ పాలనను నియంత్రించకపోతే రాష్ట్రానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. మనందరం కలిసికట్టుగా పనిచేస్తేనే దానిని నియంత్రించగలమని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిని గెలిపించి 2024లో జరిగే ఎన్నికల్లో టీడీపీ గెలుపుకు రెఫరెండంగా మార్చాలని తెలిపారు. రాజధానిని నిర్మించలేని రాజు రాష్ట్రాన్ని ఏం ఉద్ధరిస్తారని వారు ఆరోపించారు. టీడీపీ అభ్యర్థి విద్యావంతుడని, వైసీపీ అభ్యర్థి నేరచరిత్ర కలిగిన వ్యక్తన్నారు. ఇది దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరు మొదటి ప్రాధాన్యత ఓటును శ్రీకాంత్‌కు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాష్ట్ర కార్యదర్శి జన్ని.రమణయ్య, దొడ్డపనేని.రాజానాయుడు, కనపర్తి.గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణలో అరుదైన శస్త్రచికిత్స




**నెల్లూరు మార్చి 11, ప్రభాతవార్త–వైద్యం** నగరానికి చెందిన 42 ఏళ్ళ జానకి అనే మహిళకు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ఆరోగ్యశ్రీ ద్వారా అత్యంత అరుదైన శస్త్రచికిత్సను చేశామని నారాయణ సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ హరిప్రసాద్ తెలిపారు. శనివారం నారాయణ ఆసుపత్రిలో జరిగిన విలేఖరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఈఎన్‌టీ డాక్టర్ రమేష్‌బాబు మాట్లాడుతూ జానకి అనే మహిళకు 25ఏళ్ళుగా ఆయాసంతో బాధపడేదన్నారు. ఆమె పలు ఆసుపత్రిలకి వెళ్ళి పరీక్షలు చేయించుకునేదన్నారు. ఈ క్రమంలో యాంటిబయోటిక్స్, పల్మనాలజీకి సంబంధించిన మందులు వాడగా ఆయాసం తగ్గి, మళ్ళీ వచ్చేదన్నారు. ఈ క్రమంలో గతనెల 26న ఆమెకు తీవ్రమైన ఆయాసం, దగ్గు వచ్చి క్లిష్ట పరిస్థితుల్లో ఆమె నారాయణ ఆసుపత్రికి వచ్చిందన్నారు. తాము అన్ని రకాల పరీక్షలు చేయగా థైరాయిడ్ గడ్డ రెండు ఊపిరితిత్తుల మధ్యగా పెరిగి, పెరిగి సుమారుగా గుండె సమీపానికి వెళ్ళిందన్నారు. సాధారణంగా పైకి థైరాయిడ్ వాపు కనిపిస్తుందన్నారు. అయితే అందుకు విరుద్ధంగా ఇక్కడ గుండె వైపు శరీరం లోపలి వైపు పెరగడం వల్ల ఇతర వైద్యులు అంతలోతుగా పరిశీలన చేయలేదన్నారు. ఈ స్థితిలో రోగికి ధైర్యం చెప్పి ఊపిరితిత్తుల మధ్యగా ఉన్న ఎముకలకు ఎలాంటి డ్యామేజీ లేకుండా అతి క్లిష్టమైన ఛాలెంజ్‌గా తీసుకుని శస్త్రచికిత్స చేశామన్నారు. థైరాయిడ్ గడ్డను తొలగించామని వారు వెల్లడించారు. ప్రస్తుతం ఆమె కోలుకుందన్నారు. థొరాసిక్ వ్యాస్కులర్ సర్జన్ డాక్టర్ టీఆర్.ధ్వారకనాథ్, ఈఎన్‌టీ విభాగపు హెడ్ ప్రొఫెసర్ డాక్టర్ జనార్ధన్‌రావు, డాక్టర్ విజేత, డాక్టర్ ఇంద్రనీలరెడ్డిల బృందంతో ఈ శస్త్రచికిత్సను విజయవంతం చేశామని తెలిపారు.

## రాష్ట్రానికి వెన్నుముక పట్టభద్రులే

**నెల్లూరు మార్చి 11, ప్రభాతవార్త–వైద్యం** రాష్ట్రానికి వెన్నుముక పట్టభద్రులేనని తెలుగుదేశం పార్టీ నగర నియోజకవర్గ అధ్యక్షుడు ధర్మవరం.సుబ్బారావు పేర్కొన్నారు. శనివారం నగరంలోని 46, 47 డివిజన్ల పరిధిలో ఉన్న చిన్నబజారులో తెలుగుదేశం పార్టీ బలపరచిన ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల.శ్రీకాంత్‌ను శాసనమండలికి పంపించాలని పట్టభద్రులకు సుబ్బారావు ప్రచారం చేస్తూ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ లాంటి పెత్తందారుల నుంచి పట్టభద్రులకు విముక్తి కలగాలంటే రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కంచర్లని ఖచ్చితంగా శాసనమండలికి పంపాలన్నారు. పట్టభద్రులకు జగన్ చేసిన అన్యాయానికి ఇదే ఆఖరి ఛాన్స్ కావాలన్నారు. ఇలాంటి మోసగాడిని ఇంటికి సాగనంపడానికి ఈ ఎమ్మెల్సీ ఎన్నికలే తొలి అడుగు కావాలన్నారు. మీ మొదటి ప్రాధాన్యత ఓటును కంచర్ల.శ్రీకాంత్‌కి వేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో డాక్టర్ గణేష్‌కుమార్, కేసీ.భాస్కర్, పివి.రత్నం, వేణు, రమణయ్య, సుధా, మునికుమార్, మన్నార్‌స్వామి, మునిశేఖర్, సిద్ధకళాచారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రోత్సాహకాలు



**వింజమూరు, మార్చి11ప్రభాతవార్త:** వింజమూరు వైఆర్ జూనియర్ కళాశాలలో అపస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు నియోజకవర్గ స్థాయి టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభావంతులైన వింజమూరు బాలుర ఉన్నతపాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు కలిగిరి సిఐ సాంబశివరావ్ శనివారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో తన సొంత నిధులను పలు విభాగాల్లో ప్రతిభ కనపరచిన విద్యార్థులకు నగదు బహుమతి తోపాటు వారిని శాలువాలతో, మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఎంతో అనుభవంతో విద్యార్థులను తీర్చిదిద్దడంలో ముందుంటారన్నారు. తల్లిదండ్రులు కూడా విద్యార్థుల పట్ల పర్యవేక్షణ కలిగి వారి చదువు , బాగోగులను పరిశీలిస్తుండాలన్నారు. అపస్ నిర్వహించిన నియోజకవర్గస్థాయి టాలెంట్ టెస్ట్‌లో పాఠశాలకు చెందిన తులసిశ్రీరెడ్డి ప్రథమస్థానం, గుణసాత్విక్ ద్వితీయస్థానం, నవీన్, విష్ణువర్ధన్‌లు విజేతలుగా నిలిచారని వారికి తనవంతుగా మొదటి బహుమతి 2వేలు, ద్వితీయబహుమతి 1500, తృతీయబహుమతి 1500, నాల్గవ బహుమతిని 1000రూపాయలను అందించారు . తల్లిదండ్రులు విద్యార్థుల పరిక్ష సమయంలో వారిని పర్యవేక్షిస్తూ ప్రేమతో గమనిస్తూ ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాలకొండయ్య, ఉపాధ్యాయులు వై.మోహన్‌రెడ్డి, ఎం.శ్రీనివాసులురెడ్డి, కె.తిరుపాలు, దేగా శ్రీనివాసులు, సి.హెచ్.మహేంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు .

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన తహసిల్దార్



వింజమూరు, మార్చి11ప్రభాతవార్త: వింజమూరులోని బాలుర ఉన్నతపాఠశాలలోని ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను శనివారం తహసిల్దార్ చొప్పా రవీంద్రబాబు తన సిబ్బందితో కలిసి పరిశీలించారు. స్థానిక బాలుర ఉన్నతపాఠశాలలోని 132,133 పట్టభద్రుల నియోజకవర్గ పోలింగ్‌కేంద్రాలు, ఉపాధ్యాయ నియోజకవర్గ పోలింగ్ కేంద్రం 66ను పరిశీలించారు. పాఠశాలలోని వసతులైన మరుగుదొడ్లు, ఎలక్ట్రిసిటీ, తాగునీటిని పరిశీలించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాలకొండయ్య, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ షేక్ శిరాజ్, మండల సర్వేయర్ ఖాదర్‌హుసేన్, విఆర్ఒలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చిరంజీవి యువత జిల్లా నూతన అధ్యక్షుని పరిచయ కార్యక్రమం




నెల్లూరు,మార్చి11 ప్రభాతవార్త–విద్య ఇటీవల చిరంజీవి యువత నూతన జిల్లా అధ్యక్షునిగా ఎంపికైన మార్కెట్ సురేష్ పరిచయ కార్యక్రమాన్ని శని వారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెగా బ్రదర్, జ నసేన నాయకులు కొణిదల నాగ బా బు మిత్రులు వేమలపాటి అజయ్ కుమార్ పాల్గొని మా ట్లాడారు. అభిమానులు గర్వించే విధంగా జీవితాన్ని గడుపుతున్న మెగాస్టార్ చిరు అందరికి ఆదర్శప్రాయుడన్నారు. నేత్రదానంతో వేలమందికి చూపును, రక్తదానంతో లక్షలమంది జీవితాలను బ్రతికించిన ఆయన అభిమానులను కూడా అందుల భాగస్వాములను చేయటం సంతోషదాయకమన్నారు. చిరంజీవి యువత నూతన అధ్యక్షునిగా మార్కెట్ సురేష్‌ను ఎంపిక చేయటం అభినందనీయమన్నారు. ఆయన సారథ్యంలో జిలా ్లలో చిరంజీవి యువత మరింత బలపడుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. అలాగే యువత నాయకులు, మెగా అభిమానులు జనసేన కోసం కష్టపడాలని అందరూ ఏకతాటిపైకి వచ్చి వపన్ కళ్యాణ్ గెలుపుకోసం పనిచ్యాలని పిలుపునిచ్చారు. యువత జిల్లా అధ్యక్షులు సురేష్ మాట్లాడుతు తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షునిగా ఎంపికచేసిన నాగబాబుకి ధన్యవాదాలు తెలిపారు. ఆయన నమ్మకాన్ని నిలబెట్టుకుని అందరిని కలుపుకుంటూ పోతానని తద్వారా యువత బలోపేతానికి పాటుపడతానిని పేర్కొన్నారు. అనంతరం పేద విద్యార్థులకు అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో యువత రాష్ట్ర నాయకులు ఏటూరి రవికుమార్, కారంపూడి కృష్ణారెడ్డి, పావుజెన్ని చంద్రశేఖర్‌రెడ్డి, చదలవాడ రాజేష్, కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, ప్రసాద్‌యాదవ్, గుర్రం కిషోర్‌బాబు, కరిముల్లా, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాలు

**సీతారామపురం మార్చి 11 ప్రభాతవార్త** సీతారామపురం మండలంలోని సీతారామపురంలో రోశమ్మ అనే మహిళ రోడ్డుపై వెలుతుండగాడిజేపేటకు చెందిన వ్యక్తి బైకులో వస్తు ఆమెను ఢీకొట్టాడు.అనంతరం ఆమెను సీతారామపురంలోని108 వాహనం ద్వారా సీతారామపురం ప్రభుత్వ వైద శాలకు స్దానికులు తరలించారు. వైద్యులు మెరుగైన చికిత్స కోసం ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించడం జరిగింది. ఈమేరకు ఎస్ఐ కిషోర్‌బాబు దర్యాప్తు చేస్తున్నారు.

## ఎన్ని ఆరోపణలు చేసినా భయపడేదిలేదు



**హరినాథపురం,మార్చి11,ప్రభాతవార్త** తనపై ఎన్ని అసత్య ఆరోపణలు చేసిన భయపడేది లేదని మాజీ మంత్రి,నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్ తెలిపారు.విజయమహల్ గేట్ సెంటర్‌లోని రాజన్న భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నుడా చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్ ఫ్లెక్సీల విషయంలో తనకు సంబంధంలేదన్నారు.తన ప్రమేయం లేని అన్ని విషయాల్లోనూ తనపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.తనపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నది ఎవరో తనకు తెలుసు అని ఎవరికి భయపడేది లేదని తేల్చిచెప్పారు.ఈ సమావేశంలో డిప్యూటి మేయర్ ఖలీల్,కార్పొరేటర్లు వేనాటి శ్రీకాంత్‌రెడ్డి,గణేశం వెంకటేశ్వరరెడ్డి,వేలూరి మహేష్, రంగయ్య,రవిచంద్ర,స్థానిక నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ఆవిర్భావ సభ "ఛలో మచిలీపట్నం"ను విజయవంతం చేయండి



**నెల్లూరు,మార్చి11 ప్రభాతవార్త–విద్య** ఈనెల 14న మచిలీపట్నంలో నిర్వహించ తలపెట్టిన తమ పార్టీ 10వ ఆవిర్భావ సభను అందరూ పాల్గొని జయప్రదం చేయ్యాలని జనసేన జిల్లా ప్రధానకార్యదర్శి గునుకుల కిషోర్ పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని స్థానిక గాంధీబొమ్మ సెంటర్‌లో మచిలీపట్నం సభ విజయాన్ని కాంక్షింస్తూ జనసేన ఆద్వర్యంలో వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గునుకుల ముఖ్య అతిధిగా పాల్గొని పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తమ అధినేత పవన్‌కళ్యాణ్ మీద ప్రేమతో మచిలీపట్నంలోని రైతులు స్వచ్ఛందంగా సభను ఏర్పాటుచేసుకునేందుకు పొలాలని ఇవ్వటం జరిగిందన్నారు. రాష్ట్రంలోని ప్రజలను, పెట్టుబడి దారులను, వ్యాపారులను ఇబ్బందులకు గుర్తిచేస్తూ రాష్ట్రాబివృద్ధిని వైకాపా అడ్డుకుందన్నారు. అవసరం లేని, సంక్షేమాన్ని చేస్తూ అప్పుల ఊబిలో రా ష్ట్రాన్ని నెట్టేశారని ఆరోపించారు. ఇటీవల విశాఖలో జరిగిన ఇన్వెస్టర్స్ మీట్‌లో వైకాపా పార్టీ పేటిఎం మనుషులే సూటూ బూటూ వేసుకుని హడావిడి చేశారని, అసలైన పెట్టుబడి దారులను రప్పించటంలో ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. 13వేల కోట్ల పెట్టుబడులు తెచ్చామని బాకాలు ఊదుకుంటున్న ఐటి మంత్రి, అదే రోజు ఈ పెట్టుబడులు కార్యరూపం దాల్చే వరకు నమ్మకం లేదు అనటం ప్రజలను మోసగించటమేమన్నారు. వైకాపా అసమర్ధ పాలనకు చెరమగీతం పాడే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. గత ఎన్నికల్లో అర కొర ఓట్లతో గెలిచి అదికారంలోకి వచ్చిన వైకాపాకు తమ అధినేత గట్టిగా బుద్ధిచెప్పనున్నారన్నారు. తమ అధినేత నిర్ణయానికి కట్టుబడి ఉన్నామని, ఆయన ఆశయ సాధనకు కృషిచేస్తమన్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటును చీల్చకుండా ప్రత్యామ్నాయ పార్టీగా తాము ఆవిర్భవించనున్నామన్నారు. 14న మచిలీపట్నంలో జన జాతరగా జరుగనున్న సభకు జిల్లాలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, అనుభందల సంఘ నాయకులు, మేదావులు పాల్గొని విజయవంతం చేయ్యాలని కోరారు. ఈ కార ్యక్రమంలో నాయకులు ప్రశాంత్‌గౌడ్, కంతర్, షాజహాన్, అలేఖ, హేమచంద్ర యాదవ్, శరవణ, మౌనేష్, కళాయి చిన్నరాజ, ప్రసన్న, వెంకీ, పవన్, కళా ్యణ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలతో ఉన్నతస్థాయికి సోపానం



**వింజమూరు,మార్చి11ప్రభాతవార్త:** విద్యార్థులు చదువులో చక్కగా రాణించి 10వ తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధిస్తే భవిష్యత్‌లో ఉన్నతస్థాయిని చేరుకునేందుకు ఫలితాలు సోపానాలుగా నిలుస్తాయని కలిగిరి సిఐ సాంబశివరావ్ పేర్కొన్నారు. శనివారం బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాల కొండయ్య ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిఐ సాంబశివరావ్ మాట్లాడుతూ త్వరలో జరగనున్న 10వ తరగతి పరిక్షల్లో విద్యార్థులు ఉత్తమఫలితాలు సాధించేందుకు తల్లిదండ్రుల సహాయ సహకారాలు కూడా పిల్లలకు ఉండాలన్నారు. పిల్లలకు ప్రశాంత వాతావరణం ఉండేలా చూడాలన్నారు. విద్యార్థులకు పట్టుదల, కృషి, ఏకాగ్రత జోడించి విద్యలో బోధనలు చేయాలని తల్లిదండ్రులు విద్యార్థిని ప్రోత్సహించాలన్నారు. పరిక్షల సమయంలో టివిలు సెల్‌ఫోన్‌లు చూడరాదని, ఆటలకు కొద్ది సమయం విరామం ఇవ్వాలన్నారు. ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాలను సాధించి పాఠశాలకు, గ్రామానికి, తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలన్నారు. పాఠశాలలో తన కుమార్తె కూడా 10వ తరగతి చదువుతుందన్నారు. ఉపాధ్యాయుల బోధనను గుర్తించి తన కుమార్తెను ఈ పాఠశాలలో చేర్పించానన్నారు. రానున్న 10వ తరగతి పరిక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు తన నెల జీతాన్ని విరాళంగా ఇస్తానని ప్రకటించారు. ఈకార్యక్రమంలో యల్లాల మోహన్‌రెడ్డి, ఎం.శ్రీనివాసులురెడ్డి, కె.తిరుపాలు, దేగా శ్రీనివాసులు, సి.హెచ్.మహేంద్ర , విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రావూస్‌లో ఘనంగా ఫ్రెషర్స్‌డే వేడుకలు



**నెల్లూరు,మార్చి11 ప్రభాతవార్త–విద్య** రావూస్ ఫార్మసీ కళాశాల ఫ్రెషర్స్‌డే వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.ఫ్మారశీ కళాశాల సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులు స్వాగతం పలుకుతూ ఈ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా రావూస్ విద్యాసంస్థల సిఈఓ ఎన్.శివారెడ్డి పాల్గొని మాటా ్లడారు. కళాశాలలో అందిస్తున్న ఉత్తమమైన విద్య, ఉపాధి అవకాశాలు, విద్యార్థులు క్రమశిక్షణతోరాణించటం వంటి విషయాలు వివచరించారు. తొలుత కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గుణశేఖర్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. విద్యాసంస్థల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

**నెల్లూరు మార్చి 11, ప్రభాతవార్త–వైద్యం** జగన్ పరిపాలనలో రాష్ట్రంలోని ప్రజలు అంధకారంలోకి వెళ్ళారని భవిష్యత్తు చక్కదిద్దాలంటే అది ఒక్క చంద్రబాబునాయుడుతోనే సాధ్యం అవుతుందని తెలుగుదేశం పార్టీ నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డి అన్నారు. శనివారం శ్రీనివాసులురెడ్డి 8,9 డివిజన్లలో ఆయన ఉదయం మార్నింగ్ వాక్ చేస్తున్న వారితో టీడీపీ బలపరచిన కంచర్ల.శ్రీకాంత్‌కి మీ మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వస్తే అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలు, దాడులు, హత్యలు, మానభంగాలకు మరోసారి లైసెన్స్ ఇచ్చినట్లేనన్నారు. ఉపాధ్యాయులు, పట్టభద్రులు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఓటు వేయాలని విజ్ఞప్తి చేశాడు. ఈ ప్రచారంలో నాయకులు బ్రహ్మంగుప్తా, జహీర్, ప్రశాంత్, హరికృష్ణ, బీసీ.బాబు, బ్రహ్మానాయుడు, పి.పెంచలయ్య, శేఖర్‌రావు, ఎం.కిరణ్‌చౌదరి, నరహరి, సుబ్బు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.